నేటి దినపత్రిక
17వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,5 మే 2024


# చంద్రబాబుకు ఘన స్వాగతం




**నూజివీడు, మేజర్ న్యూస్:** ప్రజాగళం యాత్రలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం నూజివీడు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. స్థానిక రోటరీ కళ్యాణమందిరం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద కు చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు చేరుకున్నారు. నూజివీడు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి దంపతులు స్వాగతం పలికి విజయ హారతులు ఇచ్చారు. అక్కడ కొద్దిసేపు చంద్రబాబు నాయుడు ముఖ్య నేతలతో మాట్లాడారు. అనంతరం పండ్ల మార్కెట్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలో గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దమ్మున్న మేనిఫెస్టోతో

# బెంబేలెత్తిన జగన్




- సీఎం విధ్వంస కారుడు, సైకో, మోసగాడు, అహంకారి, నియంత
  రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే పొత్తులు
- తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే
- అమరావతి మన రాజధాని
- నూజివీడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
  స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ కొడుకు దందాలకు ఫుల్ స్టాప్ పెడతాం
  ప్రజాగళం సభలో చంద్రబాబు

**నూజివీడు,మేజర్న్యూస్:** తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో కు ఎంతో దమ్ము ఉందని, దీనిని చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భయపడిపోయాడని తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పేదల అభ్యున్నతే పరమావధిగా మేనిఫెస్టో రూపొందించామని వెల్లడించారు. మేనిఫెస్టోను నూరు శాతం అమలు చేసే బాధ్యత నాదేనని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన నూజివీడులో చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్ర శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పై పలు విమర్శలు చేశారు. ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో అరాచక పాలన జరిగిందని, ఫలితంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు గురయ్యారని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన కోసం పనిచేసుకునే రకమే కానీ ఏనాడు పేదల కోసం ముఖ్యమంత్రిగా పని చేయలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతాయి, కానీ చేతలు గడప కూడా దాటవని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ని ఒక విధ్వంస కారుడు, సైకో, మోసగాడు, అహంకారి, నియంతగా అభివర్ణించారు. ఇటువంటి వ్యక్తికి బుద్ధి చెప్పాలంటే..ఫ్యాన్ గుర్తును చిత్తుగా ఓడించి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలని, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.కూటమి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ వలన మనమంతా మన భూమిపై హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు.



ఇటువంటి చీకటి చట్టాలను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేస్తానని, రెండో సంతకం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడంపై చేస్తానని తెలిపారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిని జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశాడని, ఉమ్మడి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తానని అన్నారు. అమరావతి రాజధాని అయితే నూజివీడు ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నూజివీడు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దామని, సంపద సృష్టించే బాధ్యత నాదని చంద్రబాబు భరోసా ఇచ్చారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను వివరించారు. నూజివీడు నియోజకవర్గ అభ్యర్థి కొలుసు పార్థసారథి ని గెలిపించి, శాసనసభ పంపాలని పిలుపునిచ్చారు. నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తానని తద్వారా మెట్ట ప్రాంతమైన నూజివీడుకు పుష్కలంగా సాగునీరు లభిస్తుందని అన్నారు. అదేవిధంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని మామిడి రైతులకు ప్రత్యేక భరోసా ఇస్తానని హామీ ఇచ్చారు. నూజివీడు పట్టణంలో రహదారులు, మురుగు కాలువలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నూజివీడు శాసనసభ్యుడు మేక వెంకట ప్రతాప్ అప్పారావు పై పలు విమర్శలు చేశారు. ఇక్కడ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మూడుసార్లు గెలిచినప్పటికీ ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయాడని ఆరోపించారు. ఆయన కుమారుడు దందాలు, రౌడీయిజం చేస్తున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వడ్డీతో సహా వసూలు చేస్తాను ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ సభలో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్, నూజివీడు అభ్యర్థి కొలుసు పార్థసారథి తదితరులు ప్రసంగించారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 5,690 మంది ఉద్యోగులు

### - హోమ్ ఓటింగ్‌లో పాల్గొన్న 863 మంది ఓటర్లు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. తొలిరోజు శనివారం ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల్లో జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 5,690 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 735 మంది,కైకలూరు నియోజకవర్గంలో 468 మంది,నూజివీడు నియోజకవర్గంలో 471 మంది,చింతలపూడి నియోజకవర్గంలో 1001 మంది, పోలవరం నియోజకవర్గంలో 1195, ఏలూరు నియోజకవర్గంలో 972 మంది,దెందులూరు నియోజకవర్గంలో 848 మంది పోస్టల్ బ్యాలెట్ ను ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో వినియోగించుకున్నారు.
ఏలూరు జిల్లాలో హెూం ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్నా వారిలో శనివారం నాటికి జిల్లా మొత్తం మీద 863 మంది హెూం ఓటింగ్ వినియోగించు కోగా,పోలవరం నియోజకవర్గంలో 90 మంది, ఉంగుటూరు లో 213 మంది, ఏలూరు లో 100 మంది, చింతలపూడి లో 118 మంది, దెందులూరు లో 92 మంది, కైకలూరు లో 151 మంది , నూజివీడు లో 99 మంది హెూం ఓటింగ్ వినియోగించు కున్నారు.

## 'నరసాపురం' స్థానం

# 2వ ర్యాండమైజేషన్ పూర్తి



**భీమవరం,మేజర్న్యూస్:** స్థానిక కలెక్టరేట్ లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల2వ ర్యాండమైజేషన్ ప్రక్రియనుఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సాధారణ అబ్జర్వర్లు ఎం.దీపా, ఎల్ నిర్మల్ రాజ్ పరిశీలనలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈఎంఎస్ 2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిటి ఎం.సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు కె.కరుణాకర్, ఏ.పద్మనాభం, సి.జ్వాలా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.శ్రీనివాస్, కె బి ఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలకృష్ణని

# గెలిపించండి..

### ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న



**రాజమండ్రి / ఏలూరు ,మేజర్న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం రూరల్ నియోజకవర్గం లిఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ సారథి పేద బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతిశ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గని,రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గూడూరు శ్రీనివాస్ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న లిపేదలకు అమ్మ ఒడి,వైయస్సార్,జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన,నాడు ు నేడు తో స్కూల్స్, జగనన్న గోరుముద్ద, జగనన్న పక్క ఇల్లు,వైఎస్ఆర్ ఆసరా, వైయస్సార్ 0 వడ్డీ, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా,వివిధ సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం కోట్లాదిమందిని ఆదుకున్నదని అన్నారు.గత 14 సంవత్సరాల పరిపాలించిన చంద్రబాబు నాయుడు ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశ పెట్టలేదని, ఇప్పుడు అబద్ధాల హామీ పత్రం తీసుకుని ప్రజలను మోసం చేయడం కోసం బయలుదేరారని వీరన్న విమర్శించారు చంద్రబాబు మోసపూరిత మాటలు ఎవరు నమ్మరని అన్నారు. స్థానిక టిడిపి ఎమ్మెల్యే బుచ్చి చౌదరి నియోజకవర్గ అభివృద్ధికి పని చేయలేదని అన్నారు.ఈ సమావేశంలో సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్ర సొలోమోను రాజు, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సరళిని పరిశీలించిన చింతమనేని



**పెదపాడు,మేజర్ న్యూస్:** పెదపాడు మండలం వట్లూరు లోని సి.ఆర్.ఆర్. మహిళా కళాశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సరళిని దెందులూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను చింతమనేని ప్రభాకర్ దృష్టికి తెచ్చిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జేసి లావణ్య వేణి దృష్టికి ఉద్యోగుల ఓటింగ్ ప్రక్రియ సమస్యలను ఆయన తీసుకువెళ్లారు. ఓటర్ల పూర్తి వివరాలు నమోదు చేసుకుని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే అన్ని చర్యలు చేపడతామని ఎన్నికల అధికారి తెలిపారు.

## కుట్రలు చేస్తున్న చంద్రబాబును ఓడించాలి

### - ఎన్నికల ప్రచారంలో ఆళ్ల నాని



**ఏలూరు,మేజర్న్యూస్:** మోసపూరిత హామీలతో, అబద్ధాలతో సంక్షేమం పేద ప్రజలకు దూరం చేసే కుట్ర చేస్తున్న చంద్రబాబుని ఓడించి,ఎమ్.ఎల్.ఏ.,ఎమ్.పి. 2 ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని కోరారు. శనివారం మాజీ ఏ.ఎమ్.సి.చైర్మన్ కురెళ్ల రాంప్రసాద్,మాజీ కార్పొరేటర్ కాపా రఘు ఆధ్వర్యంలో 12 డివిజన్, జ్వాలా పరమేశ్వర కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా సంక్షేమం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇంటి దగ్గర్లో సచివాలయాల ద్వారా పంపిణి చేస్తూ ఇంటి వద్దకే పాలన అందించిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో మరొకసారి గెలిపించాలని కోరారు. అనంతరం మార్కండేయ స్వామి గుడి వద్ద జరిగిన భహిరంగ సభలో ప్రచార వాహనం పై నుండి ఆళ్ల నాని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దుష్ట కూటమి చిత్తు గా ఓడించి, జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడి, సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించేందుకు సహకారం అందించాలని కోరారు.ఏలూరు ముంపు భారిన కాపాడేందుకు తమ్మిలేరు పై రివిట్ మెంట్ వాల్ కట్టమని, 112 కోట్ల రూపాయిలతో అండర్ డ్రైనేజి రూప కల్పనా, వైద్య విద్యాలయం ఏర్పాటు, విలీన గ్రామాల అభివృద్ధి, గోదావరి మంచి నీటి సౌకర్యం,అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టెమని మరొకసారి గెలిపించాలని ఆళ్ల నాని కోరారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ షేక్ నూర్జహన్ పెదబాబు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏ.ఎమ్.సి. చైర్మన్ నెరుసు క్సరంజీవి,మంచెం మైబాబు,డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్, ఎన్. సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్




**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫేసిలిటేషన్ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ వెంకటేష్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోను నియోజకవర్గ ప్రధాన కార్యస్థానంలోని మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జిల్లాలో అధికంగా ఏలూరులో నియోజకవర్గంలో కొత్తదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో 4 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారన్నారు. 4వ తేదీన శిక్షణ ఉన్నవారికి 5వ తేదీన పోస్టల్ బ్యాలెట్ , 5వ తేదీన శిక్షణ ఉన్నవారికి 4వ తేదీన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ఏలూరు,దెందులూరు, నూజివీడు నియోజకవర్గాలలో తాము పరిశీలించనున్నారు. జిల్లాలో 900 పైన మంది కి గాను గురువారం 400 హెూమ్ వోటింగ్‌ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. కలెక్టర్ వెంట ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకట కృష్ణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కురు వృద్ధులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక నరసింహారావు పేటకు చెందిన వి.రాఘవమ్మ 93 సం.లు,ఎం.సుబ్బారావు 103సం.లు శనివారం హెూమ్ వోటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నూజివీడు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి లావణ్య ప్రచారం



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడులో ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వలసపల్లి, ముసునూరు, చింతలపల్లి, గోగులంపాడు, చెక్కపల్లి, అక్కిరెడ్డిగూడెం, రామనక్కపేట, సోమవారం,తుమ్మగూడెం, చిత్తాపూర్,ఈస్ట్ దళిత వాడ, జనార్ధనవరం, చాట్రాయి, పోలవరం, మర్ల పాలెం.... మరికొన్ని గ్రామాల్లో నిర్విరామంగా లావణ్య ప్రచారం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో నూజివీడు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మరీడు కృష్ణ,వారి అనుచర సైనికులు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సతీష్ రాయల,ఇండియా కూటమి వామపక్ష సీపీఎం,సీపీఐ పార్టీల నేతలు పాల్గొని జయప్రదం చేశారు.

### పేరు మార్పు

నేను కొంగర ప్రశాంతి W/o గెడ్డం సుకుమార్ D.No **27-22-83**, యేటిగట్టు, జేవియర్ నగర్, ఏలూరులో నివాసముంటున్నాను. Ph **08812-236421.** నా పేరు గెడ్డం ప్రశాంతి (పాత పేరు) నుండి కొంగర ప్రశాంతి W/o గెడ్డం సుకుమార్ (కొత్తపేరు)గా మార్చడం జరిగింది.ఇకనుండి నన్ను అన్ని ప్రయోజనాల కోసం కొంగర ప్రశాంతి అని వ్యవహరించవలసిందిగా కోరుచున్నాను.

## సరిపల్లి, లిఖితపూడి గ్రామాల్లో మనకోసం మన నాయకర్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సరిపల్లి, లిఖితపూడి గ్రామాలలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి మేకల సతీష్, మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి రామమోహన నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్న). తదితరులు ఇంటింటికి తిరిగి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని కొల్లు పెద్దిరాజు, వాతాడి ఉమ, బట్టు నాగేశ్వరరావు, సికిలి జోసెఫ్, గబిడి రత్నం రాజు, సరిపల్లి బాబ్జీ, కేదాసు కొండ, రేఖపల్లి సురేష్, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు రోడ్ షో

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థి బి ఆర్ కె నాయుడు నర్సాపురం ఎమ్మెల్యే అభ్యర్థికానూరి ఉదయ కృష్ణ ప్రసాద్ లు శనివారం నరసాపురం, మొగల్తూరు మండలాల్లో రోడ్ షో నిర్వహించారు. పలుచోట్ల రైతులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమోకా శ్రీనివాస్,సోడ దాసు శ్రీధర్,పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు సౌకర్యాలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. వట్లూరులోని సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన దెందులూరు నియోజకవర్గం పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంను శనివారం కలెక్టర్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పిస్తున్నామన్నారు.



జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గ ప్రధాన కార్యస్థానం మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ దెందులూరు నియోజ కవర్గం పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంను వట్లూరులోని సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింద ని,ఫెసిలిటేషన్ సెంటర్లో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని కలెక్టర్కు జేసీ లావణ్య వేణి తెలియజేసారు .రెవెన్యూ, పోలీసు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హెూమ్ ఓటింగ్

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వృద్ధులు, వికలాంగులు, అనేక కారణాలతో లేవలేక మంచం పై ఉన్న వారి కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇంటి దగ్గరే ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేసింది. దీనిలో భాగంగా శనివారంమండల ంలోని వైయస్ పాలెం, లక్ష్మనే శ్వరం గ్రామాల్లో అధికారులు ఓట్లు వేయించారు. పంచా యతీరాజ్ ఏఈ ఆర్ నాగేశ్వరరావు, కార్యదర్శి వై వి సత్యనారాయణ, వీఆర్వో చిరంజీవి ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### మండలంలో 20 మంది వాలంటీర్లు రాజీనామా

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో 20 మంది వాలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీవో ఎంవి రమణారావు తెలిపారు. పీఎం లంక, సీతారాంపురం వార్త తదితర గ్రామాల్లోని వాలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు విచారణ అనంతరం ఆమోదించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## అభివృద్ధి - సంక్షేమం కోసం పనిచేస్తున్న నా భర్తను గెలిపించండి

### - ముదునూరి శారదా వాణి



**నరసాపురం,మేజర్న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావించి పనిచేస్తున్న నా భర్త ను గెలిపించండిఅని వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు భార్య శారదా వాణి ఓటర్లను అభ్యర్థించారు.శనివారం పట్టణంలోని 8వ వార్డ్ లో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని మునుపెన్నడూ చేయనంత అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో అనేక కీలకమైన పనులు పూర్తి చేశారన్నారు. మరొకసారిఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని ఓటర్లను శారద వాని అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## మెకానిక్లకు స్థలాల కేటాయింపు

### - నిర్మాణాలకు ఋణం



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు నగరంలో మెకానిక్ లు ప్రతి ఒక్కరికి ఏ.పి.ఐ.ఐ.సి. ద్వారా స్థలాలు కేటాయింపు చేసి వారికీ నిర్మాణం చేసేందుకు తగు ఋణ సదుపాయం కల్పిస్తామని, వారి అభివృద్ధికి అన్ని విధాలా ఆదుకొంటామని మాజీ ఉపముఖ్య మంత్రి ఆళ్ల నాని అన్నారు. శనివారంశ్రీరామ్నగర్ క్యాంప్ కార్యాలయంలో ది ఏలూరు టౌన్ ఆటో నగర్ మెకానికల్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు కర్రి ఈశ్వరరావు, కార్యదర్శి అడపా సత్యనారాయణ, మర్రాపు సత్యనారాయణ, సి.హెచ్. పూర్ణ చంద్రరావు,కమిటీ మెంబర్లు ఆళ్ల నానిని మర్యాద పూర్వకంగా కలసి తమ సంపూర్ణ మద్దతూ తెలియజేసారు. ఈసందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ రానున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాహన డ్రైవర్లు, మెకానిక్లు,వారి కుటుంబాలను ఆదుకొనేందుకు ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేస్తున్నారని, వైస్సార్ కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## వైయస్ కళాశాలలో అవగాహనా సదస్సు

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** శ్రీ వై. యస్. కళాశాల, పి.జి. సెమినార్ హాల్ నందు కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో 'బిజినెస్ ప్రాసెస్ – మానేజ్మెంట్ టూల్స్' అనే అంశంపై అవగాహనా సదస్సుకు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్కు చెందిన వర్త్యుస కన్సల్టెంట్ సర్వీసెస్ లిమిటెడ్, అసోసియేట్ డైరెక్టర్ టెక్నాలజీ కి చెందిన రాటన్నాల రామకృష్ణ, ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడారు. కంప్యూటర్ సైన్సు విధ్యార్ధిని విధ్యార్ధులు సాఫ్ట్ వేర్ సంస్థలలో ఉద్యోగం పొందాలంటే డిగ్రీ తరువాత క్రొత్త కోర్సులలో చేరడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని, టాలెంట్ ని మెరుగు పరుచుకుని, కెరీర్ని డెవలప్మెంట్ చేసుకోవచ్చును అని అన్నారు టెక్నాలజీ అబివృద్ధి చెందుతుంది అందుకు తగ్గట్టుగా కొత్త విషయాలను, స్కిల్స్ని నేర్చుకోవడం ద్వారాన్నే కెరీర్ లో అభివృద్ధి సాదించగలం అని సుసించారు.

ఈ పోటీ ప్రపంచంలో మన మీద మనకు నమ్మకం, పాజిటివ్ ఆటిట్యూడ్, మంచి ప్రవర్తన పెంపొందించు కోవడం ద్వారానే సాఫ్ట్ వేర్ సంస్థలలో ఉద్యోగం పొందటంతోపాటు మంచి స్థాయికి చేరవచ్చును అనిఅన్నారు.కళాశాలఇంచార్జ్ పిన్సిపల్ డా. జి.ఎస్.వి.



ఎస్. సాయిబాబా, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్డి సెంటర్ డైరెక్టర్ డా. సిహెచ్. శ్రీనివాస్, పి.జి. కంప్యూటర్ సైన్సు విభాగం అధిపతి పి.డబ్లు. శ్యాంబాబు,యు.జి. కంప్యూటర్ సైన్సు విభాగం అధిపతి బి.చిన వీర స్వామి, జి.సౌజన్య, సిహెచ్.లక్ష్మి, సిహెచ్.ఎస్.వి. రవి కుమార్, విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ గ్రామాల్లో మౌలిక వసతులకు కృషి

### కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్

**కలిదిండి, మేజర్ న్యూస్,** అగ్నికుల క్షత్రియ గ్రామాల మౌలిక వసతులకు కృషి చేస్తానని కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి శ్రీనివాస్ అన్నారు. కలిదిండి కళ్యాణి ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నియోజవర్గ అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కామినేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియ సంఘీయులందరూ ఐక్యతతో పనిచేసి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలో రాగానే అగ్నికుల క్షత్రియ గ్రామాలకు త్రాగునీరు రోడ్లు తదితర సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అగ్నికుల క్షత్రియ



మత్స్యకార గ్రామాలకు న్యాయం జరిగిందని, ఆదరణ పథకం కింద వలలు పడవలు ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, స్వచ్ఛ ఆంధ్ర మాజీ వైస్ చైర్మన్ సిఎల్ వెంకట్రావు, అగ్నికుల క్షత్రియ నాయకులు సంఘాని గంగాధరరావు, నాగిడి వీరబ్రహ్మం, తిరుమణి శశిదేవి, కొల్లాటి మారాజు, కొల్లాటి సత్యనారాయణ, మోకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 48.18 శాతం

## మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

**చింతలపూడి,మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 48.18 శాతం పోలింగ్ నమోదు అయినట్లు, చింతలపూడి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి అద్దయ్య తెలిపారు. చింతలపూడి బాలికల ఉన్నత పాఠశాల వద్ద జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 2079 ఓట్లగాను 1002 ఓట్లు పోలైనట్లు తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

### పార్టీ అభ్యర్థి బొడ్డు నోబుల్

**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్. ఆధ్వర్యంలో 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, మైనారిటీ, బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తానని తెలిపారు. అలాగే గ్రామాల్లో త్రాగునీరు, సిసి రోడ్లు, ఇటువంటి మౌలిక వసతులు పై దృష్టి పెడతానని ప్రతి ఊరిని నా సొంత గ్రామంగా భావించి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## శవ రాజకీయాలు చేయడం మానుకో జగన్

### కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విచ్ఛిన్నం చేసిన జగన్ శవ రాజకీయాలు ఇప్పటికైనా మానుకోవాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు నెలలుగా రాజకీయం లబ్ధి కోసం జగన్ వృద్ధుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలను పక్కదారి పట్టించి తన మాట వినే అధికారులతో పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తూ వృద్ధుల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని మే 13న జగన్కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే బ్రెడ్గా ఉన్న తనకు గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న శ్రీనివాస్ వర్మ కు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ గ్రామానికి ఏమి ఇచ్చుకున్నా రుణం తీర్చుకోలేమని దేశ రక్షణలో పునీతులైన ప్రజలకు సేవ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ గ్రామంలో 3,000 మంది మాజీ సైనిక్ ఉద్యోగులు సైనికులు ఉన్నారని వారికి మిలటరీ కాంటీన్



ఏర్పాటుకు కృషి చేస్తామని పవన్ కళ్యాణ్ గారి స్వయంగా హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. టిడిపి నియోజవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రోడ్లన్నింటినీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వేయిస్తామని, ఎర్రకాలువ అభివృద్ధి వంతెనని ఏర్పాటు కూడా తామే బాధ్యత తీసుకుంటామన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి తమ బాధ్యత అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అడుగడుగునా గ్రామంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలుకుతూ హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు.

## టిడిపి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ ఇంటింటా ప్రచారం



**చింతలపూడి,మేజర్ న్యూస్:** ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ చింతల పూడి మండలం మోడల్ కాలనీ, బోయగూడెం నుంచి ప్రచారం చేశారు.కాలేజీ విద్యార్థునులు,జన సైనికులు,పెద్దలు అధిక సంఖ్యలో ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం

### - రిటర్నింగ్ అధికారి ఎన్ఎస్ కె.ఖాజావలి





**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో పనిచేస్తూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది శనివారం నారాయణపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటీస్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె. ఖాజావలి తెలిపారు. అదే విధంగా ఈ నెల5వతేదీన కూడా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగుతు ందన్నారు. శనివారం సాయంత్రం 6.30 గంటల వరకు సుమారు 651 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారన్నారు. నియోజకవర్గం మొత్తం కలిసి 1435 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు.

## చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు బూటియా



**చాట్రాయి,మేజర్ న్యూస్:** ఎన్నికల నేపథ్యంలో చాట్రాయి మండలం కృష్ణారావుపాలెంలో అంతరాష్ట్ర సరిహద్దు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును శనివారం ఎన్నికల వ్యయ పరిశీలకులు టి. జోర్డన్ బూటియా పరిశీలించారు. సంబంధిత చెక్ పోస్టులో తనిఖీల సందర్బంగా నిర్వహిస్తున్న రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా చెక్ పోస్టులలో సంబంధిత సిబ్బంది మరింత అప్రమత్తంగావుండి అన్నివాహనాలను క్షుణంగా తనిఖీచేయాలన్నారు. ఎన్నికల దృష్ట్యా నగదు,మద్యం, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టి అన్నిరకాల వాహనాలను తనిఖీచేయాలన్నారు. అనుమానం వున్నా ముందస్తు సమాచారం వున్నా తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్బంగా చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిష్టర్లను తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు అందించారు. వీరి వెంట ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయ వ్యయ పరిశీలకులు పిఎస్ వివిఎస్ శివనాగరాజు తదితరులు ఉన్నారు.

## అడవి పాలెం గ్రామంలో గుడాల మంగతాయారు ఇంటింటి ప్రచారం





**యలమంచిలి, మేజర్ న్యూస్ :**మండలం అడవి పాలెం గ్రామం వైసీపీ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, వైసీపీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు సతీమణి మంగతాయారు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు, తన భర్త గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించి, పేద మధ్యతరగతి వర్గాలకు మేలు జరిగేలా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాలు కలుగ చేస్తారని హామీ ఇచ్చారు, వైసీపీ ప్రభుత్వంలో అనేకమంది పేద విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్న అనేకమంది ఆపరేషన్లకు పండ్లు రిలీజ్ చేసి ఆదుకున్న కుటుంబాలను ఉన్నాయని వారంతా మర్చిపోకుండా పది రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రివైఎస్జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేయాలని కోరారు,ఈ కార్యక్రమం లో మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకూరి కుమార్ దత్తాత్రేయ వర్మ , తంగెళ్ల సంజయ్ రావు , బుల్లి శెట్టి గణపతి , బొలిశెట్టి రామయ్య, దొంగ సుబ్బారావు , బోనం పరమేశ్వర రావు , బోనం శ్రీరామ్ ఉన్నమట్ల నరేష్ సిర్ర సురేష్ వై.విరెడ్డి , వీసా అప్పారావు గంజినరసింహారావ,నాగశివరామకృష్ణ , కడలి శ్రీనివాస్, పితాని బోసు, పెద్దకావు మొదలగు గ్రామ సర్పంచుల గ్రామ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకుల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## అగ్నిమాపక సేవలు వెలకట్టలేనివి



**పాలకొల్లు,మేజంన్యూస్:** అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు ఎనలేనివని మానవతా పాలకొల్లు మండలశాఖ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ అగ్నిమాపక సిబ్బంది దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం స్థానిక అగ్నిమాపక సిబ్బందిని మానవతా ఆద్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1999మే4వ తేదీనతొలిగాఈ దినోత్సవాన్ని నిర్వహించారని చెప్పారు. ఆస్ట్రేలియా లోని విక్టోరియా – లింటన్ లో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో ఐదుగురు సిబ్బంది దుర్మరణం పాలు అవ్వడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవం ప్రపంచ మంతటా నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి మద్దాల వాసు, జిల్లా బ్లడ్ డొనేషన్ కమిటీ కన్వీనర్ వారధి వెంకట రమణ,సభ్యులు సోమంచి శ్రీనివాస శాస్త్రి, తమ్మినీడి మురళీ, ముత్యాల శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం మజ్జిగ పంపిణీ

**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముదినేపల్లి సెంటర్ లో శ్రీ విజయలక్ష్మి ఫిష్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం పదవరోజు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతిరోజు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఈ విధంగా క్రమం తప్పకుండా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ పై స్థానికులు మజ్జిగ దాతలను అభినందిస్తున్నారు.



## కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి

**పెనుగొండ,మేజర్న్యూస్:** పెనుగొండ మండలం వడలి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం పార్లమెంట్ ఉమ్మడి బీజేపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరీ దేవి మొదటగా గ్రామదేవత మందాలమ్మ అమ్మవారిని దర్శించుకొని అనంతరం ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు మరియు ఆచంట నియోజకవర్గం అసెంబ్లీ కూటమి ఉమ్మడి టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణ సైకిల్ గుర్తుల పై ఓట్లను వేసి అఖండ మెజారిటీ చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .



## 6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయం

### - జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల విధుల్లో, అత్యవసర సర్వీసుల్లో పాల్గొనే వారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే జిల్లాలో ఓటు కలిగి ఉండి ఉదాహరణకు భీమవరంలో ఓటర్గా వుండి నర్సాపురంలో పనిచేస్తున్న ఉద్యోగి భీమవరంలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాలో ఓటు వున్నవారు ప్రస్తుతం జిల్లాలోని ఏ నియోజకవర్గంలో పనిచేస్తున్నారో ఆ నియోజకవర్గం ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించు కోవాల్సి ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12-డి లో దరఖాస్తు సమర్పించిన అన్ని కేటగిరీల ఉద్యోగులు మే 6,7 తేదీలలో ఓటును వినియోగించు కోవచ్చునని తెలిపారు. 6,7 తేదీలలో ఓటును వినియోగించుకొని వారు 7వ తేదీ తర్వాత కూడా ఆయా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవచ్చునని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ వివరాలు

56 - ఆచంట: ఎం వి ఆర్ గర్ల్స్ హై స్కూల్,57- పాలకొల్లు : ఎం ఎం కే ఎన్ మున్సిపల్ హై స్కూల్,ఎడ్ల బజార్ ఫైర్ స్టేషన్ వద్ద,58 - నరసాపురం : వై ఎన్ కాలేజ్ ఆడిటోరియం పక్కన,59 - భీమవరం : . ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ,60 - ఉండి : ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, ఎన్ బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, హాల్ నెం.1,61 - తణుకు : జాస్తి మహాలక్ష్మి గర్ల్స్ హైస్కూల్,62 - తాడేపల్లిగూడెం :



డా.కోడే వెంకట్రావు మున్సిపల్ హై స్కూల్. జిల్లాలో బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొనేందుకు 15,477 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వీరిలో పోలింగ్ సిబ్బంది 9,015 మంది, మైక్రో అబ్జర్వర్లు 317 మంది, పోలింగ్ విధులతో సంబంధం ఉన్న ఇతర అధికారులు 1,310 మంది, అంగన్వాడీ వర్కర్లు 910 మంది, ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 415 మంది, అత్యవసర సర్వీసులలో విధులు నిర్వర్తించేవారు 1,534, ఇతర జిల్లాలో ఓటు కలిగి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు 1,976 మంది ఓటును వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ఓటర్ సమాచార నిమిత్తం ప్రతి నియోజకవర్గంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల సమన్వయం కొరకు రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గాల వారీగా ఆచంట 91531 12266, పాలకొల్లు 81860 38738, నరసాపురం 94910 41423 భీమవరం 63020 23578, ఉండి 98886 39678 తణుకు 98499 05817 తాడేల్లిగూడెం 62812 33255. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే రామానాయుడుకు ఎటువంటి సంబంధం లేదు




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆచంట నియోజకవర్గం మామిడి శెట్టి కృష్ణవేణి ఆడియో వాయిస్, ఎవరో ఉద్దేశపూర్వకంగా చేశారని వార్తలు వచ్చాయి, దమ్ముంటే వైసిపి నాయకుడు గుడాల గోపి పోలీస్ కేసు పెట్టుకోవాలి తప్ప తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కు ఏ విధమైన సంబంధంలేని అంశాన్ని ఆయనపై బురద జల్లాలి అనుకోవడం అవివేకమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు అన్నారు, నేరచరిత్ర వైసీపీ నాయకులకు ఉందేమో కానీ క్షేత్రస్థాయిలో రామానాయుడు ప్రజల కోసం పోరాడే అంశంలో కేసులు ఉండొచ్చేమో కానీ వ్యక్తిగతంగా ఆయన ప్రవర్తన ప్రజలందరికీ తెలుసని అన్నారు,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కడలి గోపాలరావు మాట్లాడుతూ వ్యాపారాలలో తేడా చేయడం, ఇతర రాష్ట్రాల నుండి మద్యం తీసుకువచ్చి అమ్మే సంస్కృతి వైసిపి నాయకులు ఉందేమో గాని అటువంటి అలవాటు మా నాయకుడు కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలంక సర్పంచ్ తాళ్ల నాగరాజు, పీతల శ్రీనివాస్,కోడి విజయభాస్కర్,దాసరి రత్నరాజు తదితరులు ప్రసంగించారు,

## కూటమికి ఓటమి భయం

### మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** కూటమిలో ఓటమి భయం పట్టుకొందని, దీనితో దుష్ప్రచారాలకు తెరతీసారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. శనివారం పెనుగొండ మండలం సిద్ధాంతంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధితో ప్రజల మనస్సులో వైఎస్సార్ సీపీ పై మక్కువ రోజురోజుకు పెరుగుతుందన్నారు. దీంతో కూటమి అభ్యర్థులు ఓటమి అంచులకు చేరుకొన్నారన్నారు. ఓటమిని ముందుగానే గ్రహించి జీర్ణించుకోలేక అదిగో అవినీతి, ఇదిగో అవినీతి అంటూ కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండదన్నారు. ప్రజలకు ఎవరు అవినీతి పరులో తెలుసునన్నారు. అవినీతి బురద వేయాలని చూసిన ఎటువంటి ప్రయోజనం ఉండదని హితవు పలికారు. అయిదేళ్లలో ప్రతీ గ్రామంలోనూ అభివృద్ధి చేసామన్నారు. సచివాలయ భవనాలు, రహదారులు, డ్రయినేజీల నిర్మాణాలు చేపట్టామనానరు. పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. వీటిని మసిపూసి మారేడుకాయ చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. వీరి కుయక్తులను ప్రజలే తిప్పికొడతారని హెచ్చరించారు. సంక్షేమ లబ్ధి పొందిన ప్రతీ ఒక్కరూ రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరావు, జడ్పీటీసీ పోదూరి గోవర్ధన రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, మండల అధ్యక్షుడు నల్లమిల్లి బాబి రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యురాలు రిజ్వాన ఉమర్ షరీఫ్, మండల యూత్ ప్రెసిడెంట్ సుంకర నాగబాబు,గుత్తుల సత్యవతి రాముడు, ఎస్సీ సెల్ కన్వీనరు పలివెల శ్రీను, గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదరరావు, దేవస్థానం ఛైర్మన్ బోళ్ల బుజ్జి, కార్యదర్శి రొక్కాల ధనరాజు, కుడిపూడి సూరిపండు, చిక్కాల చిన్న, కంఠంశెట్టి నాని, నక్కా కృష్ణ, నక్కా సూర్యనారాయణ, రొక్కాల సామ్యూల్, మాకా కొండయ్య, నూకపెయ్య సూర్యారావు, గంటి నాగరాజు, వీరవల్లి సతీష్, కౌరు వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - ఎలక్షన్ కమిషన్

### నిబంధనలు పాటించకపోతే చర్యలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ అనుసరించి ప్రతి ఒక్కరు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవడానికి ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీపై ఉన్న అభిమానంతో ఎదుట పార్టీ వారిని విమర్శించడం గాని ఎదుట పార్టీ వారి పట్ల దుష్ప్రచారాలు చేయడం గానీ అసత్య ప్రచారాలు చేస్తూ వారి మనోభావాలకు ఇబ్బందులు కలిగే విధంగా నడుచుకో రాదని,ఎన్నికల ర్యాలీలలో రాజకీయ పార్టీలు 18 సంవత్సరాల లోపు పిల్లలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని,ఎలక్షన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా ఎలక్షన్ కేసులలో ఉంటే వారి బంగారు భవిష్యత్తు పాడవుతుందని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని విదేశాలకు వెళ్లాలన్న ఈ కేసులు వలన ఇబ్బందులు పడతారని ఎస్పి అన్నారు. ఎలక్షన్ సమయాలలో నమోదు చేసే క్రిమినల్ కేసులలో ఉన్నటువంటి వారిపై రౌడీషీట్లను ఓపెన్ చేస్తారని, ఎలక్షన్ కేసులలో ఉన్న వారిపై ప్రతి ఎలక్షన్ కు బైండోవర్ కేసులను నమోదు చేస్తారని,పచ్చని గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకొనడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి విజ్ఞప్తి చేశారు.

### కష్టజీవుల కోసం పోరాడే 'బండి'ని గెలిపించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** పేదలు, కార్మికులు, కష్ట జీవుల కోసం నిరంతరం పోరాడే "బండి వెంకటేశ్వరరావుని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక వంగాయ గూడెం సెంటర్, గొల్లాయిగూడెం, మరడాని రంగారావు కాలనీ, అరుంధతిపేట, గులాబీ తోట, తోపాటు పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య కు హస్తం గుర్తుపై, సిపిఐ పార్టీ వెంకటేశ్వరరావుకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఐ గెలుపు ఏలూరు నగర అభివృద్ధికి తోడ్పడుతున్నారు. బిజెపి, వైసిపి, టిడిపి విధానాలతో భవిష్యత్తులో కేంద్రం, రాష్ట్రం, మరింత ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం మోడీని, రాష్ట్రంలో వైసీపీ ని గద్దె దింపి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ ప్రచారంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబి,అడ్డగర్ల లక్ష్మి ఇందిర,మావూరి విజయ,ఎ.అప్పలరాజు,గేదెల నాగేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి పళ్ళెం కిషోర్,నాయకులు ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

### సాహిత్య పోటీల్లో బాలచందర్ విజయ కేతనం



**పెనుగొండ, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్యాభివృద్ధికి అవిరళ కృషి చేయుచున్న వివిధ సాహితీ సంస్థలు.. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, కావ్యలహరి, ముస్లిం రచయితల సంఘం, అక్షర శిల్పం, నిర్వహించిన జాతీయ అంతర్జాతీయ కవితా పోటీల్లో ప్రముఖ కవి ,రచయిత, గాయకుడు పెనుగొండ ఎస్వికెపి పి.వి.జూనియర్ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బాలచందర్ పాల్గొని విజేతగా నిలిచినట్లు విలేకరులకు తెలిపారు. సాహితీ సంస్థల కార్యవర్గం అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేశారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం, ప్రిన్సిపాల్ కెవిఆర్ సూర్యనారాయణ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## రూ.337.07 కోట్ల విలువైన 1,70,198 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### - రైతులకు ఇంతవరకు రూ.238.22 కోట్లు చెల్లింపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో నేటి వరకు 13,006 మంది రైతుల వద్ద నుండి 337.07 కోట్ల రూపాయల విలువైన 1,70,198 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సంబంధిత వివరాలు ఆమె తెలియజేస్తూ ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు జిల్లాలో 17 మండలాలైన భీమడోలు, దెందులూరు, ఏలూరు ,నిడమర్రు ,పెదపాడు, పెద్దవేగి, ఉంగుటూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం,పోలవరం, టి.నర్సాపురం, లింగంపాలెం ,కామవరపుకోట, నూజివీడు, ముసునూరు,చింతలపూడి 107 రైతు భరోసా కేంద్రాల్లోని 24,461 మంది రైతులకు చెందిన 1,88,056 మెట్రిక్ టన్నుల ధాన్యంను



నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన 3 మండలాలైన టి.నర్సాపురం,బుట్టాయి గూడెం, ఆగిరిపల్లి 18 రైతు భరోసా కేంద్రాల్లో వరి పంట కోతలు, ఆరబెట్టు కునే దశలో ఉన్నదని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఎదురుకొన్నచో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం కు తెలియజేయవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. 08812-30448,77020 03584, 7569562076, 75695 97910 ఫోన్ నెంబర్లకు రైతులు పిర్యాదు చేయవచ్చు నన్నారు.

## ఎన్డీఏ కూటమికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మద్దతు

**ఏలూరు,మేజర్ న్యూస్:** బలహీనవర్గాలకు చెందిన ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి వారిపైనే దాడులు జరిగేలా రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తోన్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు, ఏలూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేట చంటి విమర్శించారు. ఏలూరు శాంతినగర్లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ కార్యాలయానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు విచ్చేశారు. అత్మీయ స్ ఈ సందర్భంగా టిడిపి, జనసేన, బీజేపి కూటమికి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ బీసీల పట్ల ముఖ్యమంత్రి జగన్ ప్రదర్శిస్తున్న విధానాలను ఎండగట్టారు. సామాజిక న్యాయం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి అన్నిరంగాల్లోనూ అదే విధానాలను కొనసాగించారా అని ప్రశ్నించారు. ఈ విధానాలను ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగానే ఏలూరుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఆయన మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి తనకు అత్యంత అప్తులన్నారు. వారి సోదరునిగా బడేట చంటి టిడిపిలో తనకున్న ప్రత్యేకతను చాటుకునే విధంగా ముందుకెళ్తున్నారని, అలాగే విద్యావంతుడైన పుట్టా మహేష్ కుమార్ యాదవ్కి పార్లమెంట్ సీటు కేటాయించడం బీసీల పట్ల చంద్రబాబుకున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. చెబుతోన్న విషయాన్నే ఆచరణలో పెట్టేందుకు ఆలోచన చేస్తున్న కూటమి అభ్యర్థులందరికీ తమ మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఇదే విషయాన్ని ప్రతి ప్రాంతంలోనూ వినిపిస్తూ వస్తున్నామని, బీసీల శక్తినంతటినీ కూడగట్టి, బీసీలకు న్యాయం చేసే ఎన్డీఏ కూటమికే మద్దతిచ్చేలా ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి పుట్టా మహేష్



కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి పదవులు, ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు సామాజిక న్యాయంలో భాగంగా పెద్ద సంఖ్యలో బీసీలకు కేటాయిస్తున్నామంటూ ఊదరగొట్టేస్తోన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కీలక అధికారులందరినీ తన సామాజిక వర్గానికి చెందిన వారినే ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. తన చుట్టూ ఉండేందుకు అర్హతలేని బీసీలు, తన గెలుపునకు మాత్రం అవసరమయ్యారా అని మండిపడ్డారు. బీసీలను ఓటుబ్యాంకుగా మాత్రమే జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ఆయన అన్నారు. ఏలూరు అసెంబ్లీ కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అణచివేత దోరణికి చరమగీతం పాడి స్వేచ్ఛాయుత పాలన అందించడం టిడిపి, జనసేన, బీజేపి కూటమితోనే సాధ్యమన్నారు. బీసీలే వెన్నెముకలుగా గుర్తించిన టిడిపి తొలి నుండి వారికి వెన్నుదన్నుగా ఉంటూ వస్తోందని స్పష్టం చేశారు. ఈ విషయం గుర్తుంచుకున్న ప్రతి బీసీ సోదరుడు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో కూటమి గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 'గూడెం'లో కూటమికి గట్టి దెబ్బ

**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ంలో కూటమికి గట్టి దెబ్బ తగిలింది. కూటమిలో ప్రధాన పక్షమైన తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్ వారి అనుచరులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ కౌన్సిలర్గా,వైస్ చైర్మన్గా పదవులు నిర్వహించారు. టిడిపికి రాజీనామా చేసిన కిలాడి ప్రసాద్ భారీ ఊరేగింపుగా శనివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.



**కిలాడికి ప్రముఖమైన స్థానం : మంత్రి కొట్టు**

టిడిపిని వీడి వైయస్సార్సీపీలో చేరిన కిలాడి ప్రసాద్ కు పార్టీలో ప్రముఖమైన స్థానం కల్పిస్తానని డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. వారి గౌరవం, హుందాతనానికి తగినట్లుగా పార్టీ నుంచి పూర్తి అండదండలు ఉంటాయి అన్నారు. కిలాడిని తన సొంత మనిషిగా చూసుకుంటానన్నారు.

**కిలాడికి ప్రత్యేక స్థానం : వడ్డి**

పార్టీ మీద ఎంతో అభిమానంతో వైయస్సార్సీపి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా చేరిన కిలాడి ప్రసాద్ కు భవిష్యత్తులో పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు అన్నారు. ఆయన ఉన్నత స్థానంలో తీసుకురావడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

**జగన్ తోనే బంగారు భవిష్యత్తు : ఈలి నాని**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉందని మాజీ ఎమ్మెల్యే ఈలి నాని అన్నారు. రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా తనతో పాటు ఉన్న కిలాడి ప్రసాదు, మారిశెట్టి సుబ్బారావు తన నిర్ణయాన్ని గౌరవించి వైసిపిలో చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జగన్ చేసే మంచి కార్యక్రమాల ఫలాలు అందరికీ అందుతున్నాయి అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఎమ్మెల్యేగా కొట్టు సత్యనారాయణ ను, ఎంపీగా గూడూరి ఉమాబాలను మంచి మెజారిటీతో గెలిపించేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఈలి నాని పిలుపునిచ్చారు.

### ఘనంగా దర్శకరత్న


### "దాసరి నారాయణరావు77 వ జయంతి



**పాలకొల్లు మేజర్ న్యూస్:** దర్శకరత్న దాసరి నారాయ ణరావు 77 వ "జయంతి "ఘన ఘన నిర్వహించారు, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలోజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు, శ్రీ కృష్ణ దేవరాయసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం, నటీనట సంక్షేమ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాల హరిబాబు మాట్లాడుతూతెలుగు సినిమా రంగంలో యుగకర్తగా భాసిల్లిన డాక్టర్ దాసరి మన వూరి కావడం మన కందరికీ గర్వకారణం అని మన తెలుగు చిత్ర పరిశ్రమలో నాలుగు దశాబ్దాలుగా.. ఒక మీరు శిఖరం లా నిలబడి 152 సినిమాలు తీసి రికార్డు సృష్టించారని , దర్శకుడుగానే కాకుండా నటుడుగా, మాటల ,పాటల,కథా రచయిత గా,ఎంతో ప్రతిభావంతంగా నిలిచారని, పత్రికారంగం,బుల్లితెరను కూడా శాచించారని,రాజకీయ రంగం లో ..కేంద్రమంత్రిగా..పనిచేసారని ,పాలకొల్లులో వుమెన్స్ డిగ్రీ కాలేజ్, కాలువ వంతెన,ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేశారని అందుకే పురప్రముఖులు అంతా కలిసి వారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని తెలియజేస్తూ....దాసరికి జయంతి నివాళులు సమర్పిరారు. ఈకార్యక్రమంలోపుత్సల నాగాలింగే శ్వరరావు, మండెలపెద సత్యనారాయణ,విస్సాసుబ్బారావు,రాయ సూరిబాబు ,పశ్యావుల రవికుమార్,ఇనుకొండ శేషాద్రి,గంధంయేసు పాదం ,నిమ్మలభానుప్రకాష్పాల్గొని దాసరి కి ఘన నివాళులు అర్పించారు.

### ఎన్నికల విధులలో ఉన్న

### 14 వేల మందికి పోస్టల్ ఓటింగ్ బ్యాలెట్



**నూజివీడు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా పరిధిలో 14 వేల మంది ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ ఓటింగ్ బ్యాలెట్ను వినియోగించుకుంటున్నట్లు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటి ప్రాంగణంలో శనివారం ప్రారంభమైన పోస్టల్ ఓటింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న శాశ్వత సిబ్బంది 12 వేల మంది, పోలీసు సిబ్బంది మరో 2 వేల మంది మొత్తం పోస్టల్ ఓటింగ్ బ్యాలెట్ ను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. శనివారం, ఆదివారం 2 రోజులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగుతుందన్నారు. ఏలూరు జిల్లా పరిధిలో 85 సంవత్సరాలు పైబడ్డ వృద్ధులు 900 మంది హెూం ఓటింగ్ విధానాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. శుక్రవారం నుండి హెూం ఓటింగ్ విధానం కొనసాగుతోందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చెలరేగకుండా ముందుస్తూ చర్యల్లో భాగంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.